# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 360 | పేజీలు: 5 | వెల: రూ.4/- | గురువారం 14 ఆగస్టు 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## గణేశ్ మండపాలన్నీ జియో ట్యాగ్

హైదరాబాద్, ఆగస్టు 13 (నమస్తే ఉదయం)

గణేశ్ నవరాత్రుల సందర్భంగా సెక్టార్ ఎస్ఐలు తమ పరిధిలో ఏర్పాటు- చేసిన మండపాల పూర్తి వివరాలు సేకరించి జియో ట్యాగింగ్ చేయాలని నగర సీపీ సీవీ ఆనంద్సూచించారు. మండపాల ఏర్పాటు- నుంచి నిమజ్జనం వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బందోబస్తు ఏర్పాట్లపై అధికారులతో ఆయన సన్నాహక సమావేశం నిర్వహించారు. క్షేత్రస్థాయిలో ఇన్‌స్పెక్టర్‌లు మండపాల నిర్వాహకులతో తరచూ సమావేశాలు నిర్వహించి వారికి కావాల్సిన ఏర్పాట్లు- చేయాలని సూచించారు.

## గోల్కొండ కోటలో జాతీయ జెండా
# ఎగురవేయనున్న సీఎం రేవంత్ రెడ్డి

### గోల్కొండ కోటను సందర్శించిన సిఎస్.. పంద్రాగస్ట్ ఏర్పాట్లపై సమీక్ష



హైదరాబాద్, ఆగస్టు 13 (నమస్తే ఉదయం)

ఆగష్టు 15వ తేదీన జరిగే స్వాతంత్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్రానికి చెందిన ప్రముఖులు ఆయా జిల్లాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. ఈ మేరకు సీఎస్‌రామకృష్ణారావు జిల్లాల్లో ఆవిష్కరించే ప్రముఖుల పేర్లను పేర్కొంటూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని గోల్కొండ కోటలోని రాణి మహల్ దగ్గర ఉదయం 10 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. రాష్ట్ర మంత్రులు, ఇతర ప్రముఖులు జిల్లాల్లో ఉదయం 9.30 గంటలకు ఆయా జిల్లాల ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసి గార్డ్ ఆఫ్ ఆనర్‌లో గౌరవ వందనం స్వీకరించనున్నారు. ఈ మేరకు రాష్ట్రంలోని కలెక్టర్లు, జిల్లా కలెక్టర్లు తదగుణంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఓ వైపు వర్షాలు కురుస్తున్నా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈనెల 15న స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగే గోల్కొండ కోటలో నేడు జరిగిన ఫుల్ డ్రెస్ రిహార్సల్స్‌నురాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణా రావు పరిశీలించారు. అధికారులతో కలసి ఆయన బుధవారం గోల్కొండకోటను సందర్శించారు. అధికారులకు పలు సూచనలు చేశారు.



### హైకోర్టు గడువులోపు
# ఎన్నికలు జరిగేనా?

### నోటిఫికేషన్ జారీ చేస్తారా... మరింత సమయం కోరుతారా...?
### ఎటు తేలని బీసీ రిజర్వేషన్లు... సందిగ్ధంలో రాష్ట్ర ప్రభుత్వం

నమస్తే ఉదయం బ్యూరో, ఆగస్టు 13

రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల విషయం ఎటు తేలకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం సందిగ్ధంలో పడింది. రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం విధించిన గడువులోపు ఎన్నికల నిర్వహించాల.... లేదా మరింత సమయం తీసుకోవాలా తేల్చుకోలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉంది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం వాటా దక్కించి ఎలక్షన్లకు ముందుకు పోవాలన్న రాష్ట్ర ప్రభుత్వం కు 42 శాతం రిజర్వేషన్లు ఇప్పట్లో అమలు అయ్యేలా లేకపోవడంతో ఎన్నికల నిర్వహణపై గత వారం రోజులుగా సమీక్షల మీద సమీక్షలు నిర్వహిస్తుంది. ఎన్నికలకు ముందు, ప్రభుత్వ ఏర్పాటు తర్వాత రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం సాధ్యం కాకపోతే పార్టీ పరంగా టికెట్లు ఇచ్చి బరిలో నిలిపేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టింది. అయితే హైకోర్టు విధించిన గడువు ..మిగతా 2లో

# భాగ్యనగరంలో దంచికొడుతున్న వర్షం

### అవసరమైతేనే ప్రజలు బయటకు రావాలని సూచన
### గంటకు 50కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం
### ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించిన జీహెచ్ఎంసీ

హైదరాబాద్, ఆగస్టు 13 (నమస్తే ఉదయం)

హైదరాబాద్ మహానగర వ్యాప్తంగా వర్షాలు దంచికొడుతున్నాయి. వరుణాగ్రహానికి రోడ్లు, లోతట్టు కాలనీలు చెరువులు, నదులను తలపిస్తున్నాయి. పలు ప్రాంతాల్లో డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. రోడ్లపైకి భారీగా వరద చేరడంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. నగర పరిసర ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షానికి మూసీ నదికి వరద పోటెత్తింది. హైదరాబాద్‌లో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరికలు జారీచేసింది. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అవసరమైతేనే బయటకు రావాలని సూచించింది. ఇప్పటి వరకు అత్యధికంగా రంగారెడ్డి జిల్లా బాలాపూర్‌లో 93.5 మిల్లీ మీటర్ల వర్షపాతం ..మిగతా 2లో



### ఎమ్మెల్సీ కోదండరాం
# ఎన్నిక రద్దు

### సుప్రీంకోర్టు సంచలన తీర్పు.
### సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన ఎమ్మెల్సీల రద్దు తీర్పు

నమస్తే ఉదయం బ్యూరో, ఆగస్టు 13



గవర్నర్ కోటలో ఎమ్మెల్సీగా ఎన్నికైన ఎమ్మెల్సీ కోదండరాం ఎన్నిక రద్దు చేస్తూ సుప్రీంకోర్టు సంచలనమైన తీర్పు ఇవ్వడంతో. కోదండరాంపై బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోషల్ మీడియా వేదికగా విరుచుకుపడ్డారు. ఉద్యమకారుడు, తెలంగాణ ఓ అభిమాని తన ఆత్మఘోషతో ఎమ్మెల్సీ కోదండరాంపై కవిత రూపంలో వెలిబుచ్చిన ఆవేదన బుధవారం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.


ఒక వ్యక్తిపై ఉన్నటువంటి ద్వేషం
నీ కళ్ళను మూసేసింది
వైఖరి నీ చేతనే చితికిపోయింది
పల్లకి ఎక్కాలని
పదవుల కోసం పరువు తీసుకున్నావు!

కేశ సమానమైన గౌరవం
నీ చేత్తోనే కత్తిరించుకున్నావు
నీ శబ్దం, నీ నినాదం
ఒక వ్యక్తితో ఉన్నప్పుడు
గర్జనగా ఉండేది
ఇప్పుడు చులకన చప్పుళ్లే నీకు మిగిలాయి!

రాజకీయాల బజారులో
నీ ఆత్మను తాకట్టు పెట్టావు
నీ గౌరవం పదవుల కోసం
చిల్లర కాసులకే అమ్ముకున్నావు
మీరు కోల్పోయింది కుర్చీ కాదు
మీరు కోల్పోయింది మీ మనిషితనం!

ప్రజలు ఇక
నిన్ను నాయకుడిగా చూడరు
ప్రతీకారపు ముసుగులో
మీకు మీరే అవమానపు
మోసపూరిత విగ్రహమైపోయారు!

మీ కథ ఇక పాఠం కాదు
బజారులో చెట్టుపై వేలాడుతున్న
చినిగిన పాత బ్యానర్‌లా
నిన్ను చూసి వెళ్ళిపోతారు!



అధికారులతో కలిసి సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.

### జోరుగా కురుస్తున్న వర్షాల పట్ల
# అప్రమత్తంగా ఉండాలి

### నియోజకవర్గంలో వర్ష ప్రభావంపై సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
### బడంగ్పేట్, మీర్పేట్, తుక్కుగూడ కమిషనర్లు, ఇతర సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి: సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, ఆగస్టు 13 (నమస్తే ఉదయం)

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల రంగారెడ్డి జిల్లా ప్రజలతో పాటు మహేశ్వరం నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రజలను కోరారు. బుధవారం మహేశ్వరం నియోజకవర్గం లోని జల్పల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో వర్షాల ప్రభావం, సమస్యల పరిష్కారంపై...మాజీ మంత్రి, ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబితా రెడ్డి మాట్లాడుతూ... అధికారులు వార్డు వారీగా వర్షం ప్రభావిత ప్రాంతాల పరిస్థితులను సమీక్షించాలని తెలిపారు. ముఖ్యంగా ఉస్మాన్ నగర్, నబీల్ కాలనీ, శ్రీరామ్ కాలనీ వంటి చెరువుల పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏ సమస్య వచ్చినా వెంటనే అధికారులకు తెలియజేయాలని సూచించారు. మున్సిపల్ సిబ్బంది ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని, విపత్కర పరిస్థితుల్లో ఒకరికి ఒకరు తోడుగా ఉండాలని ..మిగతా 2లో

### ఉత్తమ్ కుమార్ రెడ్డికి
# మాజీ మంత్రి హరీశ్ రావు లేఖ

### కాళేశ్వరం ప్రాజెక్టు కింది జలాశయాలను నింపాలని విజ్ఞప్తి
### రైతుల కోసం ఆరో ప్యాకేజీ వద్ద ఉన్న మోటార్లు ఆన్ చేయాలన్న మాజీ మంత్రి
### జలాశయాల్లో నీరు నింపకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని వెల్లడి

సిద్దిపేట,ఆగస్ట్13 (నమస్తే ఉదయం)

నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి హరీశ్‌రావు లేఖ రాశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కింద ఉన్న జలాశయాలు నింపాలని అందులో విజ్ఞప్తి చేశారు. మధ్య మానేరు, అన్నపూర్ణ, రంగనాయక్‌సాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ, బస్వాపూర్ జలాశయాలను నింపాలని కోరారు. రైతుల కోసం ఆరో ప్యాకేజీ వద్ద ఉన్న మోటార్లు ఆన్ చేయాలన్నారు. జలాశయాల్లో నీరు నింపకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. వెంటనే కాళేశ్వరం మోటార్లు ఆన్ చేసి రిజర్వాయర్లు నింపాలని లేఖలో పేర్కొన్నారు. రిజర్వాయర్‌లలో నీటిని సకాలంలో నింపకపోవడం వల్ల రైతులు ఆందోళనలో ఉన్నారని చెప్పుకొచ్చారు. ప్రాజెక్టు పరిధిలోని రిజర్వాయర్లను వెంటనే నింపాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్యాకేజ్-6 వద్ద మోటార్లను ఆన్ చేసి నీటి పంపింగ్ చేయాలని కోరారు. కేసీఆర్ హయాంలో హమాలీ ఖర్చులు ఇచ్చి ఇంటికి యూరియా పంపించామని గుర్తు చేశారు. ఉదయం నుంచి రైతులు వచ్చి ఇబ్బందులు పడుతుంటే



పట్టించుకొనే అధికారి లేరని అగ్రికల్చర్ అధికారులపై సీరియస్ అయ్యారు. పదేళ్లలో లేని కొరత.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు ఎందుకు వచ్చిందని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎరువుల కొరత ముమ్మాటికీ ఈ బీజేపీ , కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యమేనని విమర్శించారు. పదేళ్లలో కేసీఆర్ హయాంలో ఎరువుల ఇబ్బంది లేదని చెప్పుకొచ్చారు. ఈ ప్రభుత్వం రైతుల పట్ల చిన్న చూపునకు నిదర్శనమని ఆక్షేపించారు హరీష్‌రావు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.



హాజరైన సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు

## జోరుగా కురుస్తున్న వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**మొదటి పేజీ తరువాయి...**

ఎమ్మెల్యే ఆదేశించారు. సానిటేషన్ సిబ్బంది, వార్డు అధికారులు ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజల కోసం అత్యవసర పరిస్థితుల్లో అమలు చేసే ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కమిషనర్ బి. వెంకట్రావు, డీఈ, మాజీ చైర్మన్ అహ్మద్ సాది, మాజీ వైస్ చైర్మన్ యూసఫ్ పటేల్, అలాగే ఎంఐఎం, టిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి మాజీ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యనగరంలో దంచికొడుతున్న వర్షం

**మొదటి పేజీ తరువాయి...**

నమోదైంది. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో కుండపోత వర్షం కురుస్తుంది. ఆకాశానికి చిల్లు పడిందా అన్నట్లుగా జోరు వాన పడుతుంది. బోయిన్ పల్లి, తిరుమలగిరి, అల్వాల్, బొల్లారం, ప్యాట్నీ, పారడైజ్, బేగంపేట్, మారేడుపల్లి ప్రాంతాల్లోని ప్రధాన రహదారులతో పాటు కాలనీలకు వరద భారీగా చేరింది. పలు చోట్ల డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. బషీర్‌బాగ్, నారాయణగూడ, హిమాయత్ నగర్, అబిడ్స్, కోఠి, సుల్తాన్‌బజార్, బేగంబజార్, సైఫాబాద్, ఖైరతాబాద్ పరిసరాల్లోనూ ఎడతెరిపి లేకుండా వాన కురుస్తోంది. భారీ ఫ్లై ఓవర్ల కింద, బస్టాప్‌ల వద్ద ద్విచక్రవాహనదారులు తలదాచుకున్నారు.

## హైకోర్టు గడువులోపు ఎన్నికలు జరిగేనా?

**మొదటి పేజీ తరువాయి...**

సెప్టెంబర్ 30 లోపు ఎన్నికల నిర్వహించడంపై సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఎన్నికలు ఆలస్యం చేస్తే ప్రభుత్వంతో పాటు పార్టీపై కూడా తీవ్ర వ్యతిరేక ప్రభావం పడుతుందని ఇంటలిజెన్స్ సమాచారం ఉండడంతో హైకోర్టు ఆదేశాల మేరకు ఎన్నికలకు నిర్వహించేందుకు సన్నదమైనట్లు సమాచారం. మరో వారం పది రోజుల్లో నోటిఫికేషన్ జారీ చేసి ఎన్నికలకు వెళ్లేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసింది. అందులో భాగంగానే వచ్చే వారం నోటిఫికేషన్ జారీ చేసేందుకు ప్రభుత్వ సన్నాహాలు ప్రారంభించింది. బీసీ రిజర్వేషన్లపై గల్లి నుంచి ఢిల్లీ దాకా సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి పోరాడిన కేంద్ర ప్రభుత్వ సహకరించకపోవడంతో బీసీలకు రిజర్వేషన్ల సాధ్యం కాలేదని ప్రధాన ప్రచారాంశంతో ఈ వారంలోని ఎన్నికలకు వెళ్లేందుకు ప్రభుత్వం నిర్ణయానికి వచ్చిందని చెప్పకనే చెప్పవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా 566 జెడ్పిటిసి స్థానాలు, 31 జిల్లా పరిషత్తులు, 5773 ఎంపీటీసీ స్థానాలు,12778 పంచాయతీలు, దాదాపుగా 1,12, 934 వార్డులను పంచాయతీరాజ్ శాఖ ఇప్పటికే ఖరారు చేసి ఎన్నికల సంఘం ముందు ఉంచింది. అయితే ముందుగా ఎంపీటీసీ, తర్వాత జెడ్పిటిసి తదనంతరం గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. ఆ దిశగా అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు హైకోర్టు విధించిన గడువులోపు ఎన్నికలు పూర్తి చేసేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఎన్నికలకు సరిపడా సిబ్బందిని సిద్ధం చేయాలని జిల్లాల కలెక్టర్లకు ఆదేశించింది. ప్రభుత్వ ఇప్పటికే రాష్ట్రంలో నిర్వహించనున్న జెడ్పిటిసిలు, జిల్లా పరిషత్, ఎంపీటీసీలు, పంచాయతీలు , వార్డుల వివరాలను ఎన్నికల సంఘానికి అందించింది. రిజర్వేషన్ల జాబితా ఇస్తే ఎన్నికలకు ఏ సమయంలో వెళ్లాలో అందుకు అనుగుణంగా నోటిఫికేషన్ జారీ చేసేందుకు ఎన్నికల సంఘం సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.



## అభివృద్ధి నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు**

కూకట్‌పల్లి, ఆగస్టు 13 (నమస్తే ఉదయం) శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని భాగ్య నగర్ ఫేజ్ 3 కాలనీ లో ఓపెన్ జిమ్ ఏర్పాటు కొరకు స్థలం పరిశీలింపు నిమిత్తం జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులతో కలసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు మాట్లాడుతూ... కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు, ఎమ్మెల్యే సహకారంతో ఓపెన్ జిమ్ శాంక్షన్ అయిన సందర్భంగా జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కాలనీ అసోసియేషన్, కాలనీ వాసులతో కలసి ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసే స్థలం పరిశీలించారు. ఈ మేరకు పనులను వెంటనే మొదలుపెట్టేలా చూడాలని తెలిపారు. అలానే పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు, దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకుని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యతగా పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యమని పేర్కొన్నారు. అలానే అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని తెలిపారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదిథుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ ఏఈ రాజీవ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## పూల్ బాగ్‌కాలనీలో అంతర్గత వీడీసీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

కూకట్‌పల్లి, ఆగస్టు 13 (నమస్తే ఉదయం)కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ ఫిరోజ్ గూడ పరిధిలోని పూల్ బాగ్ కాలనీ లో పెండింగ్ లో ఉన్న అంతర్గత వీడీసీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ వీడీసీసీ రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడిమళ్ల ఆశ, వర్క్ ఇన్స్పెక్టర్ రాములు తో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పంజా రాంచందర్ ముదిరాజ్, మహ్మద్ ఖాజా, మల్లారెడ్డి, కాలనీ అధ్యక్షులు పసునూరి సభాపతి రెడ్డి, పూల్ బాగ్ కాలనీ అసోసియేషన్ సభ్యులు ఎం. పెంటయ్య, దొంతిరి సోమిరెడ్డి, పాండు, నాగేశ్వర్ రావు, బీఎన్ రావు, బి. సుధాకర్, త్రికోటేశ్వర్ రావు, ఉమా, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ సత్వరమే మంజూరు చేయాలి

**రాష్ట్ర ఆయిల్ పేడ్ జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి**

**రైతులకు సత్వరమే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్, కనెక్షన్ అందజేస్తాం: ఎస్ ఈ శ్రీనివాస్ రెడ్డి**

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13(నమస్తే ఉదయం) బీచుపల్లి ఆయిల్ మిల్లును కొత్త పామ్ ఆయిల్ మిల్లు నిర్మాణం లో భాగంగా విద్యుత్ సరఫరా కొరకు , పామాయిల్ తోటలు పెంచుటకు ఆసక్తి గల రైతులకు ట్రాన్స్ఫార్మర్, వ్యవసాయ మోటార్ కనెక్షన్లు మంజూరు చేయాలని రాష్ట్ర ఆయిల్ పేడ్ జనరల్ మేనేజర్ టి సుధాకర్ రెడ్డి కోరారు. బుధవారం గద్వాల్ మండలం టిజి ఆయిల్ ఫెడ్ ప్రాంతీయ అధికారి శశిధర్ గౌడ్ వారు గద్వాల్ జిల్లా ట్రాన్స్కో ఎస్సీ శ్రీనివాసరెడ్డిని కలిసి రైతులకు త్వరగా విద్యుత్ కనెక్షన్లు, ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేయాలని కోరారు. అందుకు విద్యుత్ గద్వాల్ సర్కిల్ ఎస్ ఈ శ్రీనివాసరెడ్డి సకాలంలో అందజేస్తామని సానుకూలంగా స్పందించారు. ప్రస్తుతం గద్వాల జిల్లాలో ఆరువేల తొమ్మిది వందల ఎకరాలలో పామాయిల్ తోటల విస్తీర్ణం వేశారని, రైతులకు సంతృప్తికరంగా దిగుబడి , ఆదాయం పొందుతున్నారని ఈ పంటకు అత్యధికంగా ఎకర వేల రూపాయలను సబ్సిడీలను ప్రభుత్వం అందజేస్తుందని తెలియజేశారు. ఆసక్తి గల రైతులు గద్వాల మండలం ఫీల్డ్ ఆఫీసర్ శశిధర్ గౌడ్ 77 9954 5418 నీ సంప్రదించవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ రామకృష్ణ,రాంబాబు పాల్గొన్నారు.



## రవికుమార్ దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన జనంపల్లి పురేందర్ రెడ్డి

కూకట్‌పల్లి, ఆగస్టు 13 (నమస్తే ఉదయం)శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో నివాసముండే రవికుమార్, లక్ష్మి దంపతుల 33 వ సంవత్సర వివాహ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ జనంపల్లి పురంధర్ రెడ్డి ఈ వివాహ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మిత్రుడు రవికుమార్, లక్ష్మి దంపతులకు పూల బొకే అందించి, శాలువాతో సత్కరించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ నిండా నూరేళ్లు అష్ట ఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థిస్తూ రవికుమార్ దంపతులకు అధ్యక్షులు పురందరెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వెంకట్రాజు, జి ప్రసాద్, తాండవ కృష్ణ, హనుమంతు చౌదరి, కుమార్ నాగేశ్వరరావు, సూర్యనారాయణ, మోహన్ రావు, లక్ష్మణ్, ప్రదీప్, రమేష్, వేణు, సురేష తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పడమటి ఆంజనేయస్వామి ఆలయ హుండీ ఆదాయం 6,17,808 రూపాయలు

మక్తల్, ఆగస్టు,13,(నమస్తే ఉదయం):మక్తల్ పట్టణ కేంద్రంలోని శ్రీ పడమటి ఆంజనేయ స్వామి ఆలయ హుండీ లెక్కించారు. బుధవారం ఆలయ హుండీ లెక్కించగా 6,17,808 రూపాయల ఆదాయం దేవాలయం ఫౌండర్ ట్రస్ట్ ప్రాణేశ చారి తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్యామ్ సుందరాచారి,కార్యనిర్వహణాధికారి, దేవాలయ అర్చకులు, సిబ్బంది , గ్రామస్తులు పాల్గొన్నారు.


శ్రీ పడమటి ఆంజనేయ స్వామి ఆలయ హుండీ లెక్కిస్తున్న భక్తులు

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**పాపిరెడ్డి నగర్ బస్తీ అధ్యక్షుడు చంద్రారెడ్డి**

కూకట్‌పల్లి, ఆగస్టు 13 (నమస్తే ఉదయం)ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజల అప్రమత్తంగా ఉండాలని కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తి అధ్యక్షుడు ఊట్ల చంద్రా రెడ్డి తెలిపారు. వర్షాల కారణంగా బస్తీలోని పలు ప్రాంతాల్లో ఇసుక చెత్తాచెదారం రోడ్లపై చేరి స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన చంద్రారెడ్డి జిహెచ్ఎంసి అధికారులకు సమాచారం అందించారు. ఈ సందర్భంగా బుధవారం జిహెచ్ఎంసి సిబ్బంది ఆయా ప్రాంతాల్లో చేరుకుని రోడ్లపై ఉన్న చెత్తాచెదారాన్ని, ఇసుక, మట్టిని ఇతర వ్యర్థాలను తొలగించారు. పనులను పరిశీలించిన చంద్ర రెడ్డి మాట్లాడుతూ అత్యవసరం అయితే తప్ప వర్షాల్లో బయట తిరుగవద్దన్నారు. వర్షాలతో కలిగే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సానిటేషన్ సూపర్వైజర్ రాములు, నేతలు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.








## భారతదేశంపై అమెరికా విదిస్తున్న 50% సుంకాలను తక్షణమే తగ్గించుకోవాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13(నమస్తే ఉదయం)భారతదేశంలో అమెరికా విధిస్తున్న 50% టారిఫ్ లను తక్షణమే ఉపసంహారించుకోవాలని రైతు కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అఖిల భారత కమిటీ పిలుపుమేరకు, భారతదేశంలో అమెరికా విధిస్తున్న అధిక పన్నులకు వ్యతిరేకంగా బుధవారం జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ లో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతాంగ సమితి రాష్ట్ర కార్యదర్శి గోపాల్ యాదవ్ సీఐటీయు జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి మాట్లాడుతూ భారతదేశంపై అమెరికా విధిస్తున్న 50 శాతం పన్నుల వల్ల భారతదేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఇబ్బందులకు గురవుతుందని అన్నారు. వస్తు సేవల ధరలు విపరీతంగా పెరిగి నిరుద్యోగం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయం ప్రధానంగా ఉన్న భారతదేశంలో అమెరికా టారిఫ్ ల వల్ల దేశంలోనే రైతులు కార్మికులు వ్యవసాయ కూలీలు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కోశాధికారి సంకర ప్రభాకర్, జిల్లా అధ్యక్షుడు నాగన్న,సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పేర్ నరసింహ,రైతంగ సమితి నాయకులు నాగరాజు ఖాజా మైనద్దీన్ సీఐటీయు నాయకులు నరసింహరాజు తదితరులు పాల్గొన్నారు.

## శుభకార్యాలలో పాల్గొన్న నాయకులు







కొత్త కోట,ఆగస్టు13(నమస్తే ఉదయం) కొత్తకోట పట్టణంలో ఏ జెడ్ రాయల్ ఫంక్షన్ హాల్ లో కారు శ్రీనివాస్ రెడ్డి కూతురు సుస్మిత రెడ్డి ,అజయ్ కుమార్ రెడ్డి దంపతుల వివాహానికి మండల నాయకులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. నవ వధూవరులను ఆశీర్వదించిన వారిలో సి డి సి మాజీ చైర్మన్ మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పాపయ్య గారి కృష్ణారెడ్డి లు ఉన్నారు. అనంతరం కొల్లాపూర్ తాలూకా పానుగల్ మండల్ మాధవరావు పల్లె గ్రామానికి చెందిన బాలకృష్ణారెడ్డి నూతన గృహప్రవేశానికి సి డి సి మాజీ చైర్మన్ మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి ,మాజీ మార్కెట్ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి, ఆత్మకూరు తాలూకా కత్తేపల్లి గ్రామానికి చెందిన మూలమల్ల రఘునాథ్ రెడ్డి ,సింగల్ విండో మాజీ డైరెక్టర్ మూలమల్ల చక్రవర్ధన్ రెడ్డి ధర్మారం గ్రామానికి చెందిన జగన్మోహన్ రెడ్డి, దాసరి రాజ వర్ధన్ రెడ్డి తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాజేంద్రనగర్ సర్కిల్‌లో వర్షం ఇబ్బందులు





ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం

బుద్వేల్, ఆగస్టు 13(నమస్తే ఉదయం): బుధవారం ఎడతెరిపి లేకుండ కురిసిన వర్షానికి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉద్యోగాలకు వెళ్లిన వారు, విద్యా సంస్థలకు వెళ్లిన విద్యార్థులు, పనులకు వెళ్లిన వారు తడుచుకుంటే వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. హిమాయత్ సాగర్ గాంధీనగర్, శివరాంపల్లి బిగ్ డాడీ రెస్టారెంట్, ఆరాంఘర్ రైల్వే బ్రిడ్జి క్రింద బాగం, దుర్గానగర్, శివరాంపల్లి రాందేవ్ బాబా దేవాలయం సమీపంలో రోడ్లపై వర్షం నీరు వచ్చి చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

**అధికారులు బస్తీలలో పర్యటించాలి: సుంకర రామ్మోహన్**

వర్షాలకు బస్తీలు చెరువులను తలపిస్తున్నాయి. రోడ్లలో వరద నీరు నిలిచి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. అధికారులు బస్తీలలో పర్యటించి నీరు నిలచిన ప్రాంతాలను గురించి సహాయక చర్యలు చేపట్టాలి. బుద్వేల్ లో కుసుమ హరనాథ బాబా మందిరం, గేట్ వే స్కూల్ మార్గంలో వరద నీరు చేరడం వల్ల వాహనదారులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

## భారీ వర్షాలకు ప్రజలు ఇబ్బందుల గురికాకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

### నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి,మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



రాజేంద్రనగర్,ఆగస్టు13(నమస్తే ఉదయం)భారీ వర్షాల కు ప్రజలు ఇబ్బందుల గురి కాకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి,మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి సూచించారు. బుధవారం కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేస్తూ అధికారులకు పలు సూచనలు చేశారు. గత మూడు,నాలుగు రోజుల పాటు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించిందని,అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇండ్ల నుంచి బయట రావద్దని ఆయన సూచించారు. జలాశయాలు,చెరువులు,కుంటలను చూడడానికి వెళ్లకూడదని అన్నారు.శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండవద్దని,తడిగా ఉన్న కరెంట్ పోల్స్, ట్రాన్సఫర్స్ తాకవద్దని సూచించారు. వరదనీరు నిలిచిపోవడం,చెట్లు కూలిపోవడం వంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు సర్కిల్ అధికారులకు వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు.రోడ్లపై నీటితో నిండిన గుంటలు,జారిపడే ప్రమాదం ఉన్నందున వాహనదారులు డ్రైవింగ్‌లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.వాటర్ వర్క్స్,ఎలక్ట్రికల్,శానిటేషన్ తదితర శాఖల అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసి,ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.ఓపెన్ నాలాలు పొంగి సమీప కాలనీలు, ఇండ్లలోకి వరదనీరు చేరకుండా నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు.ప్రధాన రోడ్లతో పాటు బస్తీలు,కాలనీల్లో వర్షపు నీరు నిల్వకుండా సాఫీగా నీటి ప్రవాహం జరిగేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. జీహెచ్ఎంసీ, జలమండలి, విద్యుత్ శేఖర్ అధికారులు సమిష్టితో ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరుపుతూ ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.జీహెచ్ఎంసీహాటోల్ ఫ్రీ నెంబర్ కు వచ్చే పిర్యాదులపై సంబంధిత క్షేత్రస్థాయిలోని అధికారులకు తక్షణ చర్యలు చేపట్టేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు.ఓపెన్ నాలాలు పొంగి వరదనీరు సమీపంలోనిపకాలనీలు,ఇండ్లలోకి చేరకుండా పర్యవేక్షణ చేయాలని పేర్కొన్నారు. ప్రధాన రోడ్లతో పాటు కాలనీలు,బస్తీలలో ఎక్కడా వర్షపు నీరు నిలవకుండా,సాఫీగా నీటి ప్రవాహం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ఏ క్షణమైనా మంజీరా బ్యారేజి గేట్ల ఎత్తివేత

### అప్రమత్తంగా ఉండాలని సూచించిన జలమండలి అధికారులు

రాజేంద్రనగర్,ఆగస్టు13(నమస్తే ఉదయం)సింగూర్ ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో భారీ వర్ష సూచనతో ప్రాజెక్టులోకి 5 వేల క్యూసెక్కులు వరద నీరు వస్తుంది.కావున,ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రాజెక్టు పవర్ హౌస్,ప్రాజెక్టు గేట్ల ద్వారా వరద నీటిని ఏ సమయంలోనైనా నదిలోకి వదలడం జరుగుతుందని నీటిపారుదల శాఖ ప్రకటించిన నేపథ్యంలో జలమండలి అధికారులు సైతం మంజీరా డ్యామ్ నుండి నీటిని విడుదల చేయనున్నారు. అందువల్ల మంజీరా డ్యామ్ దిగువ ప్రాంతాల వారు తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మంజీరా నది పరివాహక ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని,ముఖ్యంగా పశువులు,గొర్ల కాపరులు,చేపల వేటకు పోయే వారు నదిలోనికి వెళ్లరాదని జలమండలి అధికారులు విజ్ఞప్తి చేశారు.

## మానవ సేవే మాధవ సేవతో ఎంతో మందికి సేవలు

### సంస్థ చైర్మెన్ ఏర్వ కుమారస్వామి



రాజేంద్రనగర్,ఆగస్టు13(ప్రభనమస్తే ఉదయం) మానవ సేవే మాధవ సేవ నిరంతరం ప్రజా సేవకు అంకితమై పని చేస్తుందని సంస్థ చైర్మెన్ ఏర్వ కుమారస్వామి అన్నారు.రాజేంద్రనగర్ సర్కిల్‌లోని శివరాంపల్లి ప్రాంతానికి చెందిన గిద్దయ్య,నాగమ్మల కుమారుడు మధు(28)నాగర్‌కర్నూల్‌లోని ఒక ఆయిల్ మిల్లులో పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్న క్రమంలో కొన్ని రోజుల క్రితం పని ముగించుకొని ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు.మొదట హైదరాబాద్ ఈఎస్ఐ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ పథకంలో చికిత్స పొందిన ఆయన,పరిస్థితి విషమించడంతో ప్రస్తుతం పంజాగుట్టలోని సువిధ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలుసుకున్న సంస్థ సభ్యులు రూ.8 వేల ఆర్థిక సాయం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని "మానవ సేవే మాధవ సేవా"ప్రతినిధుల దృష్టికి రావడంతో మధు కుటుంబానికి రూ.8 వేల ఆర్థిక సహాయం అందించామన్నారు.మధు చాలా చిన్న వయసులోనే ఆర్థిక ఇబ్బందులు,ప్రమాదం రెండింటిని ఎదుర్కొంటున్నాడు.సమయానికి సాయం అందితే ప్రాణం రక్షించవచ్చన్నారు.ఒక్కరి నిరుపేద ప్రాణం కాపాడితే,అది జీవితంలో గొప్ప పుణ్యం అవుతుందని తెలిపారు.మనసున్న ధాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని పిలుపునిచ్చారు.సహాయం చేయదలచిన వారు 6303437575 నంబర్ కు గూగుల్ పే/ఫోన్ పే ద్వారా సొమ్మును పంపవచ్చన్నారు.మధు ప్రాణ రక్షణలో మీరు కూడా భాగస్వాములు అవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో కొంపల్లి జగదీష్,గోంత్యాల శ్రీనివాస్,సంతోష్ కుమార్,దినేష్,మంజుల,అనిత,జి.నాగమణి, గాయత్రి,ఎం.హేమలత తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాల కన్వీనర్‌గా భాస్కర్ గౌడ్



రాజేంద్రనగర్,ఆగస్టు13(నమస్తే ఉదయం) సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాల కన్వీనర్ గా అత్తాపూర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముద్దగౌని భాస్కర్ గౌడ్ నియామకం య్యారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ...సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. ఈనెల 18న రవీంద్ర భారతిలో నిర్వహించే జయంతి ఉత్సవాలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గౌడ కులస్తులు, బహుజనులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

## అత్తాపూర్, మైలార్దేవుపల్లి డివిజన్లలో హర్ ఘర్ తిరంగ కార్యక్రమాలు



సర్దార్ వల్లభాయి పటేల్ విగ్రహాన్ని శుభ్రం చేస్తున్న నాయకులు



బాబుల్ రెడ్డి నగర్‌లో జాతీయ పతాకాలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

బుద్వేల్, ఆగస్టు 13(నమస్తే ఉదయం): ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగ ర్యాలీ కార్యక్రమాన్ని మైలార్ దేవుపల్లి డివిజన్లో బుధవారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ఈ నెల 15న ప్రతి ఇంటిపై జాతీయ జెం డా ఎగురవేసుకోవాలన్నారు. ఇంటింటికి తిరిగి ఆయన జాతీయ జెండాలను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు జి.పాండు తదితరులు పాల్గొన్నారు. మహనీయుల విగ్రహాలను శుభ్రం చేసిన బీజేపీ నాయకులు :హైదర్ గూడ నందిముస్లాయిగూడలలో గల నేతాజీ సుభాష్ చంద్రబోస్, సర్దార్ వల్లబాయి పటేల్, భగత్ సింగ్, శివాజీ మహారాజ్ విగ్రహాలను బుదవారం బీజేపీ నాయకులు శుభ్రం చేశారు. హర్ మర్ తిరంగ కార్యక్రమంలో భాగంగా విగ్రహాలను శుభ్రు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమం లో నాయకులు ఎన్ మల్లారెడ్డి, ఎస్. వెంకటేశ్, ఎస్, విజయ్ కుమార్, రాచూరి రాజశేఖర్, జయానంద్ రెడ్డి, రావుల జగన్, శ్రీకాంత్ చారీ తదితరులు పాల్గొన్నారు.



శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులు

## చెన్నైలో జరిగిన యాక్షన్ రీసెర్చ్ మెంటరింగ్ స్కీమ్ శిక్షణలో పాల్గొన్న డాక్టర్ సలోమి స్నేహలత

బుద్వేల్, ఆగస్టు 13(నమస్తే ఉదయం):ఆగస్టు 9 నుంచి మూడు రోజుల పాటు చెన్నై లో బ్రిటిష్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జరిగిన యాక్షన్ రీసెర్చ్ మెంటరింగ్ స్కీమ్ (ఆర్మ్స్) సెమినార్ లో రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ కు చెందిన ఇంగ్లీష్ టీచర్ డాక్టర్ బి. సలోమి స్నేహలత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా 100 మంది ఉపాధ్యాయులు పాల్గొనగా, తెలంగాణ నుంచి 36 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తరగతులలో బహు బాషా వాదం అనే అంశంపై శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ ద్వారా ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేయడానికి అనుకూలంగా ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.



మధు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేస్తున్న ఎర్వ కుమార స్వామి

## ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువకునికి చేయూతనందించండి

బుద్వేల్, ఆగస్టు 13(నమస్తే ఉదయం):రోడ్డు ప్రమాదంలో గాయపడి అనుపత్రిలో చికిత్స పొందుతున్న శివరాంపల్లి నివాసి మధు కుటుంబానికి మానవ సేవే మాధవ సేవ సంఘం ప్రతినిధులు బుధవారం రూ. 8వేలను ఆర్థిక సహాయం చేశారు. దాతలు ముందుకు వచ్చి మధు కుటుంబాన్ని అదుకోవాలని కోరారు. గిద్దయ్య, నాగమ్మ ల కుమారుడైన మధు (28) నాగర్ కర్నూల్ లో పనులు చేసుకుని ఇంటికి వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురైనాడు. అతనికి ఇప్పటి వరకు రూ.12లక్షల వరకు ఖర్చు అయ్యింది. గిద్దయ్య పేరున ఉన్న 40 గజాల స్థలాన్ని అమ్మి వైద్యం చేయించారు. ఇంకో రూ. 70వేలు కావాలని వైద్యులు చెప్పిన నేపథ్యంలో మానవ సేవే మాధవ సేవ సంస్థ సభ్యులు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం చేశారు. దాతలెవరైన ఉంటే ముందుకు రావాలన్నారు. సంస్థ కు చెందిన ఎర్వ కుమారస్వామి, కొంపల్లి జగదీశ్, జి.శ్రీనివాస్, సంతోష్ కుమార్, దినేశ్, మంజుల, అనిత, జి.నాగమణి. గాయత్రి, ఎం.హేమలతలు పాల్గొన్నారు. మదు కు సహాయం చేయాలనుకున్న వారు 6303437575 నెంబర్ కు గూగూల్ పే చేయవచ్చున్నారు.



ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ ను కలిసి వినతి పత్రం అందచేస్తున్న నాయకులు

## విద్యానగర్‌లో డ్రైనేజీ, మంచినీటి సమస్యలు పరిష్కరించాలి

బుద్వేల్, ఆగస్టు 13(నమస్తే ఉదయం): శివరాంపల్లి వీకర్ సెక్షన్ కాలనీ, విద్యానగర్ కాలనీలలో భూగర్భ డ్రైనేజీ, మంచినీటి సమస్యలు సత్వరమే పరిష్కరించాలని కోరుతు కాలనీ వాసులు బుధవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ ను కలసి వినతి పత్రం అం దజేశారు. కాలనీ ఏర్పాటై దశాబ్దాలు గడుస్తున్న కాలనీలో కనీస వసతులు లేవన్నారు. స్పందిం చిన ఎమ్మెల్యే జలమండలి అధికారులతో మాట్లాడి విద్యానగర్ కాలనీలో డ్రైనేజీ సమస్యలు, మం చినీటి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ ను కలసిన వారిలో నాయకులు పడమటి శ్రీధర్ రెడ్డి ఎం. ప్రభాకర్ రెడ్డి, పి.జీవన్ దాస్ దాసరి రమేశ్, నర్సింగ్ రావు లు ఉన్నారు.




నిరసన తెలుపుతున్న సీ ఐ టీ యు నాయకులు

## కాటేదాన్‌లో అనుమతులు లేని పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలి

బుద్వేల్, ఆగస్టు 13 (నమస్తే ఉదయం): కాటేదాన్, గగన్ పహాడ్, బాబుల్ రెడ్డినగర్ ప్రాంతాలలో అనుమతులు లేకుండ నిర్వహిస్తున్న పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని సీఐటీయు కాటేదాన్ క్లస్టర్ కన్వీనర్ జాజుల రుద్రకుమార్ డిమాండ్ చేశారు. బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం ముందు సీఐటీయు నాయకులతో కలసి ధర్నా చేశారు. కాటేదాన్ లో సీఐటీయు చేపట్టిన సర్వే ప్రకారం విజయ్ నేహ లాంటి అనేక పరిశ్రమలు ఉన్నాయన్నారు. అధికారులు పర్యటించి అనుమతులు లేని పరిశ్రమలను మూసివేయాలన్నారు. అనుమతిలేని పొల్యూషన్ పరిశ్రమల కారణంగా భూ గర్భ జలాలు కలుషితమౌతున్నాయని, వాయు కాలుష్యం ఏర్పడుతుందని, కార్మికులకు భద్రత లేకుండా పోతుందన్నారు. నిరసన కార్యక్రమంలో సీఐటీయు నాయకులు పీసీకే భాస్కర్, బి.వెంకటయ్య, రాజు, స్వామీ, తిరుమలేష్, సంతోష్ లు ఉన్నారు.

# తెరుచుకున్న సరళ సాగర్ ప్రాజెక్టు గేట్లు

### ఆటోమేటిక్ సైఫన్ల ద్వారా నీటి విడుదల

### మదానపురం వంతెన ఉధృతంగా ప్రవహిస్తున్న నీరు

### మదనాపురం ఆత్మకూరు గ్రామాల మధ్య రాకపోకలు నిలిపివేత



వనపర్తి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13(నమస్తే ఉదయం) మదునాపురం మండల కేంద్రానికి సమీపంలో ఉన్న సరళ సాగర్ సైఫన్లు బుధవారం ఉదయం తెరచుకోవడంతో నీళ్లు క్రిందకు ఆటోమెటిగ్ గా విడుదల అయ్యాయి. వనపర్తి సంస్థానాదిషుడైన రామేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్మించిన ఈ ప్రాజెక్టు నిండిన వెంటనే ఆటోమెటిగ్గా నీరు కిందకు విడుదల కావడానికి వీలుగా ఆటోమేటిక్ సైఫన్ల నిర్మాణాన్ని ఆసియా ఖండంలోనే మొట్టమొదటిసారిగా చేపట్టారు. మదనపూర్, కొత్తకోట తదితర మండలాలలో మొత్తం 3796.20 ఎకరాలకు సాగునీరు అందించేందుకు 1952లో ప్రారంభించారు. ప్రాజెక్టు నిండిన వెంటనే సైఫన్లు తెరుచుకోవడం, నీటిమట్టం తగ్గగానే మూసుకోవడం వీటి ప్రత్యేకత. కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా సాగర్ పూర్తిస్థాయిలో నిండడంతో సైఫన్లు తెరుచుకున్నాయి. కాగా ఈ దృశ్యాలను చూసేందుకు జనం పెద్ద ఎత్తున తరలి వచ్చారు. వర్షాలు విస్తారంగా కురియడం, సరళ సాగర్ సైఫన్లు ఓపెన్ కావడం వల్ల ప్రవాహ తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. అప్రమత్తంగా ఉండాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.సరళ సాగర్ ప్రాజెక్ట్ సైఫాన్ సిస్టం ద్వారా రెండు గేట్లు తెరుచుకోవడంతో బుధవారం ఉదయం నీటి విడుదల ప్రారంభమయ్యాయి. దీంతో మదనాపురం, ఆత్మకూరు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.

**సరళాసాగర్.....**

నిజాం హయాంలో వనపర్తి సంస్థానం ఆధ్వర్యంలో నిర్మించిన సరళాసాగర్ ఆసియాలోనే సైఫన్ సిస్టంతో నిర్మించిన రెండవ ప్రాజెక్టు ఇది. దీనిని 1960లో నిర్మించారు.వనపర్తి సంస్థానాదీశుల కాలంలో వనపర్తి జిల్లాలోని మదనాపురం మండల కేం ద్రానికి కూతవేట దూరంలో ఉన్న శంకరమ్మ పేట గ్రామ శివారులోనిర్మించిన సరళాసాగర్ ప్రాజెక్టునకు ఒక ప్రత్యేకత ఉంది. 1947, జులై 10వ తేదీన వనపర్తి సంస్థానాదీశులైన రామేశ్వర్‌రావు తన తల్లి సరళాదేవి పేరుమీద ఈ ప్రాజెక్టు నిర్మాణానికి శంకుస్థాపన చేసి నట్లు చరిత్ర చెబుతున్నది. ప్రాజెక్టు నిర్మాణా నికి సంబంధించి ఇంజనీర్ పీఎస్ రామకృష్ణ ఆటో మెటిక్ సిస్టం (సైఫన్) గురించి రామేశ్వ ర్‌రావుకు వివరించారు. ఈ పద్ధతిలో ప్రాజెక్టు చేపడితే బాగుంటుందని వెంటనే పనులు ప్రారంభిం చాలని ఇంజనీర్‌కు సూచించారు, ప్రాజెక్టు కింద 10 గ్రామాలకు గాను 4,182 ఎకరాల ఆయకట్టుకు నీరు పారేలా డిజైన్ చేయాలని ఇంజినీర్‌కు సూచించారు.రామేశ్వర్‌రావు ఆదేశాల మేరకు రూ.35లక్షల వ్య యంతో ప్రాజెక్టు పనులు చేపట్టారు. 1947 లో ప్రారంభిం చిన ప్రాజెక్టు 1959లో పూర్తి చేశారు.4,448 మీటర్ల పొడవైన కట్టను ఏర్పాటు చేశారు. 1078.07 మీటర్లు, 3537 అడుగుల మట్టితో, 158.49 మీటర్లు, 520 అడుగులు రాతితో ప్రాజెక్టును నిర్మించారు. ఒక్కో సైఫన్ పొడవు 199.17 మీటర్లు, 391 అడుగులతో మొత్తం 21 ఆటోమెటిక్ సైఫన్ల నిర్మాణం చేపట్టారు. వీటిలో 4 ప్రైమరీ సైఫ న్లు, 17 సైఫన్ హుడ్స్‌తో ఏర్పాటు చేశారు. కట్ట గరిష్ట ఎత్తు 45అడుగులు, 2 చ.మైళ్ల విస్తీర్ణంలో నీళ్లు నిల్వ ఉంటాయి.

ఈ ప్రాజెక్టు కింద 4,182 ఎకరాల ఆయకట్టు ఉంది. ప్రాజెక్టుకు ప్రధానంగా ఉన్న కుడి కాలువ ద్వారా 388.32 ఎకరాలకు 8కిలోమీటర్ల మేర నీరు చేరుతుం ది. ఎడమ కాల్వ ద్వారా 3,796.20 ఎక రాలకు 20 కిలోమీటర్ల మేర నీరు చేరుతుంది. సామ ర్థ్యానికి మించి ప్రాజెక్టులోకి నీరు చేరితే ఆటోమెటిక్ సైఫన్ల ద్వారా నీరు విడుదల వుతుంది. దీని ద్వారా విడుదలైన నీరు ప్రాజెక్టు కింద ఉన్న శంకర మ్మపేట, దంతనూ రు, మదనాపురం, నెల్విడి, నర్సింగాపురం, తిర్మలాయపల్లి, రామన్‌పాడ్, అజ్జకొల్లు, చర్లపల్లి, వడ్డెవాట గ్రామాలలోని వ్యవసాయ భూములకు చేరుతుంది.

ఆటోమెటిక్ సైఫన్ సిస్టంతో రూపుదిద్దుకున్న సరళాసాగర్ ప్రా జెక్టు ఆసియా ఖండంలోనే మొట్ట మొదటిది, ప్రపంచంలో రెండోది ప్రాజెక్టుగా పేరుగాంచింది.

**ఆటోమేటిక్ సైఫన్లు....**

ఆటోమేటిక్ సైఫన్ల టెక్నాలజీని ఉపయోగించిన ప్రాజెక్టులలో ఇది ఆసియాలోనే మొదటిది. నీటిసామర్థ్యం గరిష్టస్థాయికి చేరినప్పుడు వాటంతట అవే సైఫన్లు తెరుచుకోవడం దీని ప్రత్యేకత. సైఫన్లు తెరవడానికి, మూయడానికి ఆపరేటర్లు అవసరం లేదు.

# తొందరపాటుతోనే రిత్విక్ రాజ్ ఆత్మహత్య



బుద్వేల్, ఆగస్టు 13(నమస్తే ఉదయం) : మంగళవారం రాత్రి హస్టల్ గదిలో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం లో బీఎస్సీ అగ్రికల్చరల్ చదువుతున్న రిత్విక్ రాజ్ క్షణికావేశంలో ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తుంది. 2021లో పేమేంట్ కోటా లో బీఎస్సీ అగ్రికల్చరల్ లో చేరిన రిత్విక్ రాజ్ 2025 మే 31కు తన డిగ్రీ పూర్తి చేయాల్సి ఉంది. రిత్విక్ రాజ్ డిగ్రీ పూర్తి కాలేదు. ఆయనవి బ్యాక్ లాగ్స్ ఉన్నాయి. బీఎస్సీ మూడవ సంవత్సరం సెకండ్ సెమిస్టర్ కు ఎన్రోల్మెంట్ చేసుకున్న రిత్విక్ రాజ్ తరగతులకు హాజరు కావడం లేదు. తల్లి దండ్రులతో తన డిగ్రీ పూర్తి అయ్యిందని చెప్పినప్పటికీ వాస్తవానికి అతని డిగ్రీ పూర్తి కాలేదు. పీజీ కోసం ఇటీవల జేఆర్ఎఫ్ కూడా రాశానని కుటుంబ సభ్యులతో చెప్పారని సన్నిహితులు చెబుతున్నారు. సెమిస్టర్ ఫీజుల కోసం తండ్రి దగ్గర డబ్బులు తీసుకోవడం, అవి ఖర్చు అయిపోవడంతో తిరిగి నాలుగవ సంవత్సరం సెమిస్టర్ ఫీజులు కట్టుకోలేని స్థితిలో ఉన్న రిత్విక్ రాజ్ కుటుంబ సభ్యులకు ఏమని చెప్పాలని తెలియక మంగళవారం హస్టల్ గదికి వచ్చి ఆత్మహత్య చేసుకుని ఉంటాడని అందరు అనుకుంటున్నారు.

**తొందరపాటు తోనే....**

రిత్విక్ రాజ్ తండ్రి కనకరాజు రాజ్ భవన్ లో ఈఈ గా పనిచేస్తున్నారు. తల్లి కావ్య గృహిణీ, అక్క అమెరికా లో స్థిరపడ్డారు. వారితో తన విషయాన్ని చెప్పి ఉంటే వారు ధైర్యం చెప్పేవారు. ప్రత్యామ్నాయ మార్గాలను చూపేవారు. విషయాన్ని స్నేహితులకు చెప్పుకున్న వారు ధైర్యం చెప్పే వారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం బీ హస్టల్, రూమ్ నెంబర్ 110లో ఉండే రిత్విక్ రాజ్ ఎవరితో సరిగ్గా మాట్లాడడని తొందరపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు, అధ్యాపకులు అంటున్నారు.

**సమాధి కార్యక్రమాలలో అసోసియేట్ డీన్, అధ్యాపకులు :**

ఆత్మహత్య చేసుకుని మరణించిన రిత్విక్ రాజ్ విషయాన్ని తెలుసుకున్న రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.గోవర్దన్ తో పాటు అద్యాపకులు మంగళవారం రాత్రి నుంచి ఆసుపత్రిలో ఉండి పరిస్థితిని సమీక్షించారు. సమాధి కార్యక్రమాలలో పాల్గొని కుటు ంబ సభ్యులను ఓదార్చారు. రిత్విక్ రాజ్ నివాసమైన నాగోల్ కు వెళ్లిన వారిలో డాక్టర్ ఎం.గోవర్ధన్ తో పాటు డాక్టర్ అలీబాబా, డాక్టర్ శర్మ, డాక్టర్ ప్రవీణ్ కుమార్, విద్యార్థులు ఉన్నారు.

**విద్యార్థులకు మోటివేషన్ తరగతులను నిర్వహించాలి :**

వ్యవసాయ విశ్వవిద్యాలయంలో చదివే విద్యార్థులకు అడ్వయిజర్లు ఉంటారు. ఒత్తిడి తగ్గిం చడానికి తరగతులు నిర్వహిస్తారు. అయితే విద్యార్థులకు మరిన్ని మోటివేషన్ తరగతులు నిర్వహిస్తే బాగుంటుందని పలువురు సూచిస్తున్నారు.

**మానసిక నిపుణులు ఉన్నారా ?**

వ్యవసాయ విశ్వవిద్యాలయంలో గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు మానసిక స్థైర్యాన్ని నింపడానికి గతంలో విశ్వవిద్యాలయంలో మానసిక నిపుణుల చే తరగతులు నిర్వహించేవారు. ఆ పరిస్థితి ఇప్పుడు లేనట్లు తెలుస్తుంది. ఉన్నతాధికారులు స్పందించి వర్సిటీలో మానసిక నిపుణులు చేత తరగతులు నిర్వహిస్తే బాగుంటుందని పలువురు సూచిస్తున్నారు.



మాదక ద్రవ్యాలు వినియోగించవద్దని విద్యార్థులు ప్రతిజ్ఞ చేయిస్తున్నా దృశ్యం

# మాదకద్రవ్యాలను నిర్మూలించుటలో విద్యార్థులు క్రియాశీలక పాత్ర వహించాలి

### జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో విద్యార్థులచే ప్రతిజ్ఞ

జనగామ, ఆగష్టు 13 (నమస్తే ఉదయం): జిల్లా లోని దేవరుప్పుల మండలం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం రోజున మాదకద్రవ్యాల నిరోధక దినోత్సవాన్ని కళాశాల నందు జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి (డిఐఓ )కల్లూరి జితేందర్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో సమావేశం నిర్వహించి జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో, విద్యార్థులచే మాదకద్రవ్య నిరోధక ప్రతిజ్ఞ చేపించారు.ఈ సమావేశంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ కొలిపాక భాస్కర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల విషయములో విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలి. తమ చుట్టూ ప్రక్కల వారు ఎవరైనా మాదక ద్రవ్యాలు వాడుతున్నట్లు తెలిసినచో పోలీసులకు సమాచారం ఇచ్చి వారి భవిష్యత్తును కాపాడిన వారు అవుతారని అన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జినుగ అరుణాకర్,మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పి.రాధిక చైతన్య, హరిత కుమారి, రెహమున్నీసా, సాలెహభాను, నరేష్,సైదులు, అనురాధ, వెంకటేశ్వర్లు, రవీందర్,శ్రీకాంత్ ఉదయ్ కుమార్, రాపోలు శ్రీనివాస్, భవాని, తదితరులు పాల్గొన్నారు.




# జలమండలి పునరుద్ధరణ పనులు

కూకట్ పల్లి,ఆగస్టు13(నమస్తే ఉదయం) జలమండలి ఓ అండ్ ఎం డివిజన్- %×౩% పరిధిలోని ప్రగతినగర్ రోడ్ నం.6 వద్ద ఉన్న 450 మి.మీ. వ్యాసం గల ఆర్.సి.సి. సీవరేజ్ పైప్‌లైన్ తరచూ దెబ్బతింటూ, దాదాపు ప్రతి రెండో రోజు మురుగునీరు రోడ్లపైకి వెల్లువెత్తుతోంది. దీని వల్ల ప్రగతినగర్ రహదారులపై మురుగునీరు నిలిచిపోవడంతో స్థానిక ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగి ప్రతిరోజూ భారీ వాహన రాకపోకలకు అంతరాయం కలుగుతోందని గుర్తించారు. ఈ ప్రాంతాన్ని జనరల్ మేనేజర్ (ఎలక్ట్రికల్), మూసాపేట్ సెక్షన్ మేనేజర్ పరిశీలించగా, సుమారు 18 అడుగుల (6 మీటర్ల) లోతు గల ప్రస్తుత డీప్ మాన్‌హోల్ పూర్తిగా కింద భాగంలో కూలిపోయిందని, ఎప్పుడైనా పూర్తిగా కూలిపోవచ్చని తేలింది. ప్రస్తుతం జెట్టింగ్ వాహనం , సిల్ట్ గ్రాబర్ వాహనాలను ప్రతిరోజూ వినియోగిస్తూ మురుగునీటి ఉప్పొంగడాన్ని తాత్కాలికంగా నియంత్రిస్తున్నారు.తీవ్ర వర్షాల కారణంగా, దెబ్బతిన్న మాన్‌హోల్ వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి, జెట్టింగ్ వాహనం, సిల్ట్ గ్రాబర్ వాహనం, మురుగు కాలువ సిబ్బందిని అత్యవసరంగా నియమించారు. అదనంగా, ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకుని తాత్కాలికంగా వాహన రాకపోకలను మళ్లించారు. వర్షాలు తగ్గిన వెంటనే, కూలిపోయిన మాన్‌హోల్ పునర్నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించనున్నామని అధికారులు చెప్పారు.




# స్వచ్ఛమైన ఆహార పదార్థాలు అందించాలి: కార్తీక్ రెడ్డి

### తండగరం రెస్టారెంట్‌ను ప్రారంభించిన బిఆర్ఎస్ రాజేంద్రనగర్ ఇంచార్జ్ పి కార్తీక్ రెడ్డి

రాజేంద్రనగర్, ఆగస్టు13(నమస్తే ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్దేవపల్లి డివిజన్ లో రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం బి ఆర్ ఎస్ ఇంచార్జ్ పి కార్తీక్ రెడ్డి తండగరం రెస్టారెంట్ ని ప్రారంభించారు. బుధవారం మైలార్దేవ్పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ... స్వచ్ఛమైన ఆహారం ప్రజలకు అందిస్తూ నాసిరికానికి తవు లేకుండా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన ఆహారాన్ని తండగరం రెస్టారెంట్ కి వచ్చే కస్టమర్లకు అందించాలని ప్రోపరేటర్ అక్కం శ్రీనాథ్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో అక్కెం కృష్ణ యాదవ్, అక్కెం రాఘవేంద్ర యాదవ్, రాజేష్ యాదవ్, గుమ్మడి కుమార్, మైసి రెడ్డి, జి రాజు, ఈర్ల పల్లి ప్రవీణ్, సురేష్, చిరంజీవి ,మధు, మహేందర్ ,జగన్, సరిత, మహేష్ ,భూదేవి, అరుణ రెడ్డి ,సునీల్ ,రాజు, నరేష్ యాదవ్, టిఆర్ఎస్ నాయకులు మహిళ నాయకురాళ్ళు ,వివిధ కాలానికి చెందిన కస్టమర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యేకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలు భీమ ప్రసన్న లక్ష్మీ

కొత్తకోట, ఆగస్టు 13(నమస్తే ఉదయం) దేవరకద్ర మాజీ శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర రెడ్డి కి బుధవారం హైదరాబాద్ లోని ఆయన స్వగృహంలో తనను స్వంత సోదరిలా భావించే వనపర్తి జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు భీమ ప్రసన్నలక్ష్మి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట మున్సిపల్ మాజీ చైర్మన్ పొగాకు సుకేశిని , మాజీ వైస్ చైర్మన్ బీసం జయమ్మ , మాజీ కౌన్సిలర్ పద్మ లు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.వనపర్తి జిల్లా మహిళా అధ్యక్షురాలిగా ఎన్నికైన భీమ ప్రసన్న లక్ష్మీ కి ఆల వెంకటేశ్వర రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



మాజీ ఎమ్మెల్యేఆల వెంకటేశ్వర రెడ్డి కి రాఖీ కట్టిన భీమ ప్రసన్న లక్ష్మీ



కొడకండ్ల పీహెచ్ సి లో రికార్డు లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

### సాగుకి సరిపడా యూరియానే అమ్మాలి

### వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండాలి

జనగామ, ఆగష్టు 13(నమస్తే ఉదయం): జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం కొడకండ్ల మండలంలో విస్తృతంగా ప్రకటించారు.ముందుగా రామారం చెరువును పరిశీలించి... భారీ వర్షాలు కురిసి చెరువు నిండిపోయినప్పుడు తీసుకోవాల్సిన చర్యలు గురించి పోలీసు, రెవెన్యూ,ఇరిగేషన్ శాఖల అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. అనంతరం మండలంలోని పలు ఫర్టిలైజర్ షాపులను, పాక్స్ సందర్శించి, ఇప్పటివరకు జరిగిన అమ్మకాల వివరాలను, స్టాక్ వివరాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. రిజిస్టర్ లో నమోదు చేసిన వివరాల ఆధారంగా..ఏ రైతుకు ఎంత భూమి ఉంది ఎన్ని యూరియా బస్తాలు ఇచ్చారు.. అని కలెక్టర్ చూశారు. రైతుకు ఉన్న ఎకరాలను బట్టి యూరియాను అమ్మాలని, అవసరాని కంటే ఎక్కువ యూరియాను అమ్మి కొరతను సృష్టించవద్దని ఆదేశించారు. జిల్లాలో సాగుకు సరిపడా యూరియా ఉన్నదని,దానిని సద్వినియోగం చేసుకోవాలని. ఏ రైతుకు ఎంత అవసరమో, వారి సాగు భూమికి తగ్గట్టుగా మాత్రమే యూరియా అమ్మాలన్నారు.ప్రతీ అమ్మకం కి సంబంధించిన వివరాలు రిజిస్టర్ లో పక్కగా నమోదు కావాలన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి. అటెండెన్స్ రిజిస్టర్ ప్రకారంగా. సిబ్బంది ఉన్నారా లేదా అని ముందు కలెక్టర్ తెలుసుకున్నారు.మందులు సరిపడా నిలువలు ఉన్నాయి లేదా అని కూడా చూశారు. అనంతరం వైద్యాధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ... సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అలర్ట్ గా ఉండాలని 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు.వర్షాల నేపథ్యంలో. మరింత అలర్ట్ గా ఉండాలని, సమయానికి వైద్య సేవలు అందాలన్నారు.చివరిగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి... ఇసుక,మొరం, కంకర తదితర మెటీరియల్ సమస్యలు ఏమైనా ఉన్నాయా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు.కంకర, మొరం అలాగే మేస్త్రి ల విషయం లో అధిక దరల సమస్య లు ఏర్పడితే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు.అనంతరం.. లింగాల ఘనపూర్ మండలం లోని కుందారం బ్రిడ్జ్ మీద నుండి భారీ వాహనాలు వెళ్లేందుకు వీలుగా జరుగుతున్న పనులను కూడా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమం లో రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, వైద్య తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎడతెరిపి లేని వర్షంలోనూ నియోజకవర్గంలో

# సుడిగాలి పర్యటన చేసిన సబితా ఇంద్రారెడ్డి




బెంచీలు ఉన్న కింద కూర్చున్న విద్యార్థులు, ప్రిన్సిపాల్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సబితా రెడ్డి.



విద్యార్థులతో ముచ్చటిస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.



పాఠశాల ఆవరణలో వర్షపు నీరు నిలవడంతో
వెంటనే తొలగించాలని స్థానిక నాయకులకు తెలుపుతున్న ఎమ్మెల్యే.

### లోతట్టు ప్రాంతాల్లో పర్యటన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు.

### ప్రభుత్వ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.

### వసతుల లేమితో ఉన్న విద్యార్థులను చూసి అవాక్కు..

### పాఠశాల ప్రిన్సిపల్ పై మండిపాటు.. వెంటనే విద్యార్థులకు వసతుల కల్పనకు ఆదేశాలు

మహేశ్వరం, ఆగస్టు 13, ( నమస్తే ఉదయం) రాష్ట్ర మాజీ మంత్రి, మహేశ్వర నియోజకవర్గ శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి బుధవారం మహేశ్వరం నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేశారు. నియోజకవర్గంలో వర్షం ప్రభావం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో లోతట్టు ప్రాంతంలో పర్యటించి స్థానికంగా ఏర్పడ్డ సమస్యలను వెనువెంటనే పరిష్కరించేలా సమస్యలున్న ప్రాంతాల నుంచే అధికారులకు ఫోన్ చేసి సమస్యల ను పరిష్కరించేలా కృషి చేశారు. ఎడతెరిపిలేని వర్షంలోనూ సబితా ఇంద్ర రెడ్డి నియోజకవర్గ ప్రజల క్షేమమే ధ్యేయంగా ప్రతి కాలనీలో పర్యటించి సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరిస్తుండటంతో స్థానికుల్లో ఆనందం వెల్లు వెరిసింది. ఎండనక, వాననక ఎలాంటి పరిస్థితిలోనైనా మా కోసం నిరంతరం మా మధ్య ఇలాంటి నాయకురాలు ఉండడం నియోజకవర్గ ప్రజల అదృష్టమని స్థానిక ప్రజలు చర్చించుకోవడం విశేషం.

**పాఠశాలలో ఆకస్మిక తనిఖీ**

మహేశ్వరం నియోజకవర్గంలోని నాగారం గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. కాసేపు విద్యార్థులతో ముచ్చటించి అక్కడి పరిస్థితులను, పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నాగారం ప్రాథమిక పాఠశాలలో ఫర్నిచర్ ఉండగా వాటిని ఉపయోగించకుండా పక్కనపెట్టి విద్యార్థులను నేల పై కూర్చోబెట్టడాన్ని గమనించిన మాజీ మంత్రి పాఠశాల ప్రిన్సిపల్ పై మండిపడ్డారు. పాఠశాల ఆవరణలో వర్షపు నీరు నిలువ ఉండడంతో సంబంధిత అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే త్వరిత గతిన ఈ సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అక్కడే ఉన్న పిఎసిఎస్ చైర్మన్ మంచే. పాండు యాదవ్, మాజీ సర్పంచ్ బండారు.లింగంల ను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రభుత్వ స్కూళ్లకు కార్పొరేట్ స్థాయిలో సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించామన్నారు. నేడు ఈ ప్రభుత్వంలో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని, అన్ని వసతులు ఉన్న ఉపయోగించుకోలేని దీనస్థితిలో ప్రభుత్వం, విద్యాశాఖ ఉందని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్,వైస్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజు నాయక్, సీనియర్ నాయకులుసుధాకర్ రెడ్డి, శ్రీనివాస్, నవీన్, జాన్ రెడ్డి, మాజీ సర్పంచ్ లింగం, పిఎసిఎస్ డైరెక్టర్ ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ రవీందర్, మాజీ ఉపసర్పంచ్ లతీఫ్ ఖాన్, రాజు,రాఘవేందర్ రెడ్డి, శివ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు




నియోజకవర్గంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే సబితా రెడ్డి

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలి




కేటిదొడ్డి, ఆగస్టు13 (నమస్తే ఉదయం)ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బీజేపీ అధిష్టానం పిలుపుమేరకు బీజేపీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని కేటిదొడ్డి మండలాధ్యక్షులు శ్రీపాదరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం కేటి దొడ్డి మండల కేంద్రంలో హర్ ఘర్ తీరంగా మండల కార్యశాల మరియు తీరంగా ర్యాలీ మండల అధ్యక్షుడు జి శ్రీపాద రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ దేశానికి గర్వకారణంగా నిలిచిందన్నారు. యావత్ ప్రపంచమే భారత్ ధైర్య సాహసాలు , శక్తి సామర్థ్యాలను చూసి నివ్వరపోయిందన్నారు. సింధూర్‌తో దేశ ఖ్యాతి విశ్వంలో మార్మోగిపోతుందన్నారు. అందుకే. పంద్రాగస్టు వేడుకలను మరింత ఘనంగా నిర్వహించేలా పార్టీ నాయకత్వం కార్యక్రమాలను రూపొందించింది అన్నారు. అందులో భాగంగా ఆగస్టు 10 నుండి 15 వరకు నిర్వహించే కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం పెద్ద సంఖ్యలో ఉండేలా చూడాలన్నారు. మన త్రివిధ దళాలను ప్రశంసిస్తూ, వీరుల త్యాగాలను గుర్తిస్తూ ప్లకార్డులు ప్రదర్శించాలని సూచించారు.ఆగస్టు 13 నుండి 15వ తేదీ వరకు పార్టీ కార్యకర్తలు అందరి ఇంటిపై, కార్యాలయాల భవనాలపై త్రివర్ణ పతాకం ఎగరవేయాలని, సాధ్యమైనంతవరకు పిల్లల చేత జెండాలు ఎగర వేయించాలన్నారు. ఆగస్టు 13నుండి 14 వరకు స్వాతంత్ర పోరాటకు స్మారక చిహ్నాలు, స్వాతంత్ర ఉద్యమంలో ప్రాముఖ్యత కలిగిన ప్రదేశాలు , యుద్ధ స్మారక చిహ్నాల చుట్టూ పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని, అన్ని ప్రాంతాలలో స్వచ్ఛతా కార్యక్రమాలు చేపట్టి, మహనీయులకు పూలమాలలు వేసి నివాళులు అర్పించే ప్రోగ్రాములు నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కొండాపురం భీమ్ రెడ్డి, నాగిరెడ్డి, హంపిరెడ్డ, మైలగడ్డ రాములు, కేటిదొడ్డి వీరేష్, కృష్ణ కాంత్, గంగనపల్లి జయన్న, రంగాపురం కృష్ణ, కొండన్న ,పూజారి మహదేవ్, ఈ రన్న తదితరులు పాల్గొన్నారు.



## హర్షిత, బాలకృష్ణారెడ్డిలకుశుభాకాంక్షలు తెలిపిన నాయకులు భీమ్ రెడ్డి కుటుంబ సభ్యులు

కొత్తకోట, ఆగస్టు 13(నమస్తే ఉదయం)వనపర్తి జిల్లా పానగల్ మండలంలోని మాధవరావు పల్లి గ్రామంలో హర్షిత బాలకృష్ణారెడ్డి లకు శుభాకాంక్షలు తెలిపిన బంధువులు కుటుంబ సభ్యులు. ఈ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో బంధు మిత్రులు మూలముల సత్యనారాయణ రెడ్డి, భాగ్యమ్మ, మాజీ మార్కెట్ చైర్మన్ రాజేశ్వరమ్మ భీమ్ రెడ్డి దంపతులు, సరస్వతి, సూర్య కళ , గిరిజ, పల్లవి , ఇంద్ర తేజ రెడ్డిలు పాల్గొన్నారు.



అండర్ బ్రిడ్జి నుండి ఏసీ రెడ్డి నగర్ డబల్ బెడ్రూమ్ ఇండ్ల వరకు 40 ఫిట్ల రోడ్ ను వేయాలని నాట్లు వేస్తూ సిపిఎం పార్టీ నిరసన

## రైల్వే అండర్ బ్రిడ్జి నుండి ఇందిరమ్మ కాలనీల వరకు 40 ఫిట్ల బీటీ రోడ్డు వెంటనే వెయ్యాలి

### సిపిఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి

జనగామ, ఆగష్టు 13 (నమస్తే ఉదయం): :జనగామ పట్టణంలోని రైల్వే అండర్ బ్రిడ్జి ఎల్లంల ఆటో అడ్డ నుండి బాణాపురం ఇందిరమ్మ కాలనీ ఎసిరెడ్డి నగర్ డబల్ బెడ్ రూమ్ కాలనీ వరకు వెంటనే 40 ఫీట్స్ బిటి డాంబర్ డబల్ రోడ్డు వేయాలని ప్రమాదాల బారి నుండి ప్రజల్ని కాపాడాలని సిపిఎం పార్టీ జనగామ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి డిమాండ్ చేశారు. బుధవారం బాణాపురం ఇందిరమ్మ,వెంకటేశ్వర్ల, ఆంజనేయ,అయ్యప్ప స్వామి దేవాలయాల ముందర నుండి బాణాపురం ఇందిరమ్మ కాలనీ వరకు గుంతల మయమైన రోడ్డును పరిశీలించి నిరసనగా బాణాపురంలో వరి నాట్లు వేసి నిరసన తెలిపారు. ఈసందర్భంగా బాణాపురం సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి ధరవత్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ జనగామ పట్టణంలోని 30 వార్డ్స్ కు సంబంధించిన పేద ప్రజలందరికీ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఫేస్ వన్ ఫేస్ టు ఫేస్ త్రీ అలాగే కలెక్టర్ ఆఫీస్ నిర్మాణంలో ఇల్లు కోల్పోయిన ఏసిరెడ్డి నగర్ గుడిసె వాసులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కాలనీల ప్రజలు ప్రధానంగా ఉపయోగించుకున్న రహదారి మొత్తం గుంతల మయం అయిందని దానివల్ల తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈరోడ్డు ఈవిధంగా కావడానికి బాణాపురం వద్ద నిర్మిస్తున్న ఎన్ఎచ్ రోడ్డుకు భారీ వాహనాలు క్రేన్సు రెడీమిక్స్ వాహనాలు లారీలు రావడం వల్ల రోడ్డు కెపాసిటీకి మించి భారీ లోడు ఉండడంవల్ల రోడ్డు ఎక్కడికక్కడికి పగిలిపోయిందని అన్నారు. ఈగుంతల రోడ్లలో ఆసుపత్రికి ఆపదలో ఆసుపత్రికి పోదాం అన్నా కూడా ఆటోలు కూడా రావడం లేదని సొంత వాహనాలపై పోతున్న సందర్భంలో గుంతలలో పడి కాళ్లు చేతులు విరిగాయని గత సంవత్సరం కాలనీవాసి ఒకాయన రోడ్డు గుంతలో పడి కంకర రాయి తగిలి చనిపోయిన ఉదాంతం కూడా ఉండదని వివరించారు.ఈదారి గుండా మండలంలోని 10 గ్రామాలకు చెందిన వందలాది మంది ప్రజలు రాకపోకలు సాగిస్తారని తెలిపారు.అలాగే బాణాపురంలో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతులైన అంతర్గత రోడ్లు వీధి దీపాలు మోరీలు కుక్కల సమస్య తదితరాలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రహదారి సమస్య పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ తక్షణం చర్యలు తీసుకోవాలని లేకుంటే ఈ ప్రాంత ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజయేందర్ గాజుల నాగరాజు తాటి వసంత పాముకుంట్ల రేణుక శ్రీపతి మమత నరసయ్య కాసుల నీల గుగ్గిళ్ళ పద్మ కుమారి అపర్ణ కూర లక్ష్మి శ్రీనివాస్ కొమురయ్య ఆర్య ఓధ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఎన్నికల నోటిఫికేషన్

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13(నమస్తే ఉదయం)గద్వాల పట్టణ ఆర్యవైశ్య మహాసభకు 2025%-% 2026వ సంవత్సరానికి సంబంధించి నూతన అధ్యక్షుడిని ఎన్నుకొనేందుకు జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు మేడిశెట్టి బాలస్వామి బుధవారం నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆర్యవైశ్య మహాసభలో సభ్యత్వం ఉన్నవారు అర్హులని అన్నారు. పోటీ చేసే వారు రిఫండ్ కాని, రూ.5 వేలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఆగష్టు 25న గద్వాలలోని లోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఉ.10 గంటల నుంచి పోటీ చేసే వారు నామినేషన్ పత్రాలు పొంది, 1 గంట వరకు సమర్పించాల్సి ఉంటుందన్నారు. మధ్యా హ్నం 2 గంటల నుంచి 3 గంటల వరకు నామినేషన్ల పరిశీలన, అనంతరం తుదిజాబితా ప్రకటించడం జరుగుతుందన్నారు. ఆగష్టు26న నామినేషన్ల ఉపసంహారణకు గడువు ఉంటుందన్నారు. పోటీ ఉంటే సెప్టెంబరు 7న ఉ.8 నుంచి 4 గంటల వరకు పోలింగ్, అనంతరం 4.30 గంటల నుంచి ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన ఉంటుందన్నారు. ఎన్నికలో ఏవైనా నిర్ణయాదికారము ఎన్నికల పరిశీలకులదే తుది నిర్ణయమని, ఎన్నికల పరిశీలకులుగా అల్లంపల్లి నర్సింహ్మాయ్య, పచ్చిపులుసు విజయభాస్కర్, మరిడి శ్రీకాంత్, మనుసాని రాజేంద్రప్రసాద్, నిచ్చెనమెట్ల విజయభాస్కర్, బోయలగూడెం నరేష్, నిచ్చెనమెట్ల సుమలత, అల్లంపల్లి రమాదేవి తోపాటు, రాష్ట్ర మహాసభ సభ్యులు కూడా ఎన్నికల పరిశీలకులుగా ఉంటారని వెల్లడించారు.

## పిడుగుపాటుతో ఆవు మృతి



కేటిదొడ్డి, ఆగస్టు13 (నమస్తే ఉదయం)పిడుగుపాటుతో పాడి ఆవు మృతి చెందిన సంఘటన కేటిదొడ్డి మండలంలోని పాగుంట గ్రామంలో చోటుచేసుకుంది. పాగుంట గ్రామానికి చెందిన కె.స్వామి పాడి ఆవును పొలం వద్ద మేపుతూ ఉన్నాడు. మంగళవారం సాయంత్రం వర్షం పడుతున్న సమయంలో పిడుగు పాటుకు ఆవు మృతి చెందింది. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ సుమారు రూ.60 వేలతో ఆవును కొనుగోలు చేసి జీవనం సాగిస్తున్నట్లు తెలిపాడు. పిడుగుపాటుకు ఆవు మృతి చెందడంతో ఇకపై జీవనం ఎలా సాగించాలంటూ బోరున విలపించాడు. ప్రభుత్వం తరపున స్వామిని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733